06ATP28_06ATP28.qxd 28-09-2025 PM 11:36 Page 1



# ఐకమత్యంతో అభివృద్ధిని సాధిద్దాం

- రాష్ట్ర మంత్రి సవితమ్మ



ఆత్మీయ సమావేశంలో మంత్రితోపాటు కురుబ సంఘం నాయకులు,

సోమందేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా కురుమ,కురుబ సంఘాలు అందరి ఐకమత్యంతో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా కులాభివృద్ధి నీ సాధించుకుందాం అంటూ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు ఆదివారం విజయవాడలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్రంలోని కుటుంబ సంఘం ముఖ్య నాయకులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్యులుగా హాజరైన మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలికే అభినందనలు తెలియజేశారు రాష్ట్రంలో కురుబలంత ఐకమత్యంతో అన్ని రకాలుగా అభివృద్ధిని సాధించడంలో ముందుండాలని అదేవిధంగా ఇతర కులాల వారిని గౌరవించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు రాజకీయ ఆర్థిక విద్యాపరంగా అన్ని రకాలుగా తమకు రావాల్సిన హక్కులను తాము సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలియజేశారు అదేవిధంగా రాష్ట్రంలో కురుబ సంఘం రాష్ట్ర కమిటీని త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని నిర్ణయించుకున్నట్లు సమావేశం జరిగినట్లు వివరించారు ఈ సమావేశంలో సోమందేపల్లి మండల కురుబ సంఘం అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసులు, రుద్దం మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ ,కంబాలపల్లి మంజునాథ్, పెనుకొండ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసులు, రాష్ట్రవ్యాప్త కురబ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ కొండాపురంలో యూరియా పంపిణీ



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలంలో సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు మూడు గ్రామాల రైతులకు ఆదివారం సెలవు దినం అయినా కూడా రైతులు కళ్ళల్లో సంతోషం చూడాలని కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగం రైతులకు యూరియా ను సరఫరా చేయడం జరిగింది అనంతరం ఏవో గోపాల్ మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా యూరియా వాడకం ని పంటలకు సూచించిన రీతిలోనే యూరియాను వాడాలని అధిక యూరియా వాడకం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని యూరియాకు ప్రత్యామ్నాయంగా నేను యూరియాను రైతులు వాడాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ ఓబులేసు అగ్రికల్చర్ ఏవో గోపాల్ వెంకట్ రమణ నాయకులు నల్లమల్ల శ్రీరాములు తిప్పేస్వామి నరసింహులు పాపంపల్లి తిప్పేస్వామి నాగరాజు ధనంజి నాగరాజు ప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# కాత్యాయని అవతారంలో వాసవి మాత

కళ్యాణదుర్గం రూరల్ సెప్టెంబరు 28 ప్రభాత వార్త



నియోజకవర్గ కేంద్రంలో ప్రతిష్టించిన వాసవి మాత దేవాలయంలో నవరాత్రి దసరా ఉత్సవాల అలంకారాలలో భాగంగా వాసవి మాతను భక్తాదులు కాత్యాయని అలంకారంలో ఉన్న వాసవి మాతను దర్శించారు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. దసరా ఉత్సవాలలో భాగంగా దేవి అవతారాల రూపంలో ప్రతిరోజు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది ఆదివారం నాడు ఏడవ రోజున కాత్యాయని అలంకారంలో పూజించారు తన శక్తితో కూష్మాండం అనగా అండం అర్థం సూర్య తేజస్సుతో ఉద్భవించిన అవతారం అష్ట పూజలతో అపూర్వ కాంతులతో శోభిల్లుతోంది..భక్తి ప్రపత్తులతో కొలిచిన భక్తులకు సంపద ఆరోగ్యం కీర్తి లభిస్తుందని వారు పేర్కొన్నారు అలంకృతమై శోభాయ మానంగా భక్తులకు దర్శనం ఇచ్చింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జయం విశ్వనాథ్ ఆర్యవైశ్య సోదరులతో పాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ముఖ చిత్రాన్ని ఎందుకు ముద్రించకూడదు ?

అనంతపురం జిల్లాలో ఎంహెచ్ పీ ఎస్ కార్యకర్తల సమావేశం : మన్నల సుబ్రమణ్యం.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం మండలం రాచానపల్లి గ్రామం ఎస్సీ కాలనీలోని విన్సెంట్ ఫెర్రర్ కమ్యూనిటీ హాల్లో ఎంహెచ్ పీ ఎస్ కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాత్రి చిన్న ఈశ్వరయ్య మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మన్నల సుబ్రమణ్యం అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా మన్నల సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఎంహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు, పోరాటాలు విస్తృత స్థాయిలో నిర్వహిద్దామని తెలిపారు. ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం యఫ్ ఆర్ చి ఏ రెన్యువల్ మంజూరు చేసే విధంగా ఒత్తిడి తీసుకు రావడంలో విస్తృతంగా ధర్నాలు, ఆందోళనలు చేపడదామని సూచించారు.రాష్ట్ర అధ్యక్షులు సాత్రి చిన్న ఈశ్వరయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 32 డిగ్రీలు, రెండు పీహెచ్డీలు సాధించి భారతదేశానికి న్యాయవేత్తగా, ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక సంస్కర్తగా అహర్నిశలు సేవలందించారని గుర్తు చేశారు. ఆయన కులవివక్షతకు వ్యతిరేకంగా, అంటరానితనం నిర్మూలనకు పోరాడినట్లు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రచనలో ఆయన కీలకపాత్ర పోషించారని, అలాంటి మహనీయుడి ఫోటో భారత కరెన్సీ నోట్లపై ఎందుకు ముద్రించకూడదని ప్రశ్నించారు. త్వరలో శింగనమల ఎస్సీ నియోజకవర్గంలో ఎం హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు చేపడతామని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సభకు విచ్చేసిన వారికి మన్నల సుబ్రమణ్యం తన సగృహంలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. రామతీర్థ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూటూరు రామాంజనేయులు, రాయలసీమ అధ్యక్షులు చియ్యేడు నారాయణస్వామి, జిల్లా అధ్యక్షులు హెచ్. నాగన్న మాదిగ, ఉభయ జిల్లాల అధ్యక్షులు కేఎస్. రాము, జిల్లా అధికార ప్రతినిధి వరకూటి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి




నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కనేకల్లు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కణేకల్ మండల పరిధిలోని కె.కొత్తపల్లి గ్రామం లో ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 118 జయంతి వేడుకలు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.గొప్ప స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు.1907 సెప్టెంబర్ 27న జన్మించిన భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశభక్తిని అణువణున నింపుకొని దేశ స్వాతంత్రం కోసం.సమ సమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని అన్నారు. వలస పాలకులు జరిపిన జలియన్వాలాబాగ్ మారణకాండ ఆయన్ను 12 సంవత్సరాల ప్రాయంలోనే సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఆ సంఘటన భగత్ సింగ్ ను ఆలోచింప చేసిందని గుర్తు చేశారు.సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో కరపత్రాలు విసిరి పొగ బాంబులు వేసి విప్లవం వర్ధిల్లాలి అని నినదిస్తూ పారిపోకుండా పోలీసులకు దొరికిపోయారు.తరువాత భగత్ సింగ్ కు ఆయన సహచరులైన సుఖదేవ్,రాజ్ గురులకు మరణశిక్షను విధించటం జరిగింది అని మరణశిక్షను 1931వ సంవత్సరం మార్చి 23వ తేదీన లాహోర్ జైలులో అమలు చేశారని అన్నారు. భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తారు.ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబావలి నాయకులు విజయ్, ప్రశాంత్, రవీంద్ర, భరణి పాల్గొన్నారు,

# విరాళం అందించిన వాల్మీకి సంఘ అధ్యక్షులు



విరాళం అందజేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

డి.హిరేహాళ్ సెప్టెంబరు 28 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఉపాధ్యక్షుడు మలకన్న, పలువురు సభ్యులు విరాళం వితరణ చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుల వారి స్వగృహంలో ఉపాధ్యక్షుడు, పలువురు ఆ సేవా సమితి సభ్యులతో చర్చించి వాల్మీకి విగ్రహం పైకప్పు నిర్మాణం కు విరాళంతో నిర్మించాలని తీర్మానించారు. ఈ ఈ నిర్ణయంకు సమ్మతించిన వాల్మీకి అధ్యక్షులు తన వంతు సహాయంగా రూ.10116 లు విరాళం ఉపాధ్యక్షుల వారికి అందజేశారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహం పైకప్పు ఏర్పాటుకు ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప రూ. 5116 లు, నాయకుల మేస్త్రీ మారెన్న రూ. 5116 లు, నాయకుల మల్లికార్జున రూ. 5116 లు, కెంచానపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు రూ. 5116 లు, కెంచానపల్లి గోవిందు రూ. 5116 లు, బోయపాటి ప్రకాష్ రూ.2222 లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

కనేకల్లు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



కనేకల్లు మండల కేంద్రంలోని వెలిసిన శ్రీ దుర్గమ్మ దేవి అమ్మవారు ఏడవ రోజు భక్తులకు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఉమాదేవి అమ్మ ఉదయాన్నే అమ్మవారికి గంగపూజ వివిధ అభిషేకాలు వివిధ పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం వినియోగించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అలంకరణ భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుంది ఉమాదేవి ప్రతినిత్యము అమ్మవారి ధ్యానములోనే ఉంటూ ఆ అమ్మవారి సేవకే అంకితమైంది అమ్మవారిని ప్రత్యేకంగా తమ ఇంటి వద్ద దేవాలయం నిర్మించి భక్తిశ్రద్ధలతో నిత్యము ధ్యానముతో పూజిస్తూ పూజ నిర్వహిస్తున్నారు. ఆదివారం సరస్వతి దేవిగా అలంకరణ భక్తులను ఎంతగానో ఆకర్షించింది

# మహాచండీ దేవి అలంకరణలో తగ్గపర్తి అమ్మవారు

బెలుగుప్ప, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



బెలుగుప్ప మండల పరిధిలో తగ్గపర్తి గ్రామంలో మహాఛండీ దేవి అమ్మవారి రూపంతో తగ్గపర్తి అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి అధికంగా భక్తులు విచ్చేసి, పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహింపజేసి అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అదే విధంగా బూదిగుమ్మ రామసాగ్రం గ్రామంలో మహాలక్ష్మి రూపంలో బూదిగుమ్మ పద్మావతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ గ్రామానికి చెందిన దాసరి దొనితిమ్మ కుటుంబం సభ్యులు ఆలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకుని, అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ సభ్యులు తెలిపారు. అదే విధంగా భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కొనకొండ్లలో పేకాట స్థావరం....?

వజ్రకరూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొనకొండ్ల లో గ్రామానికి కూత వేటు దూరంలో తోటలో పేకాట స్థావరం నిర్వహిస్తూ జోరుగా ఆటను సాగిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. తోటలో చూడడానికి పశువుల షెడ్డుల కనిపిస్తున్న దానిలోను, సమీపంలోని ఓ చెట్టును గుడారంగా మలిచి అన్ని రకాల సౌకర్యాలు జూదగాళ్లకు అందుబాటులో ఉంచి, రోజుకు 20 లక్షల నుండి 30 లక్షలు వరకు పేకాట నిర్వహిస్తున్నట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. ఇక్కడకు ప్రధానంగా కమలపాడు, గూళ్యపాలెం గుంతకల్లు,బళ్ళారి ప్రాంతాల నుండి వస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న వారిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు లేవని అంటున్నారు. చిట్టడవిలో దాక్కున్న వారిని సైతం ఆధునిక సాంకేతికత ఉపయోగించి పట్టుకుంటున్న నేటి తరుణంలో గ్రామానికి కూతవేటు దూరంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరం గురించి తెలియకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఎందరో జీవితాలను తలకిందులు చేసే ఈ ఆటను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని గ్రామంలో ఇలాంటివి జరగకుండా చూడాలని పోలీసు అధికారులను కోరుతున్నారు.

# డిజిటల్ బుక్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు భరోసా

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



క్యూఆర్ కోడ్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తెచ్చిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు భరోసా అని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. అధికారులు, కూటమి నాయకులు వేధింపులకు పాల్పడితే కేంద్ర కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన డిజిటల్ క్యూఆర్ కోడ్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులనైనా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఎదుర్కోవాలని కోరారు. వ్యక్తిగత విషయాలను కాకుండా కావాలనే ఇబ్బందులకు గురి చేస్తే వారి పేర్లను డిజిటల్ బుక్లో నమోదు చేస్తామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని అధినేత జగన్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నా యన్నారు. గతంలో మహిళలు తప్పిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన పవన్కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిండు శాసనసభకు బాలకృష్ణ మద్యం మత్తులో రావడమే తప్పయితే, ప్రవర్తించిన తీరు తెలుగు ప్రజలు తలదించుకునేలా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రిని పట్టుకొని గాడు అని సంబోధించడం ఆయన అహంకారానికి అద్దం పడుతోందన్నారు. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని బాలకృష్ణ గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎన్.భవాని, వైస్చైర్పర్సన్ నైరుతిరెడ్డి, కౌన్సిలర్లు లింగన్న, సుమో బాష, నీలావతి, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, మండల అధ్యక్షుడు రాము, నాయకులు నూరు నిజామీ, తదితరులు పాల్గొన్నారు.

# చండీమాతగా దర్శనమిచ్చిన ఎల్లమ్మతల్లి

గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రుల సందర్భంగా గుత్తి కోటలోని పురాతన రేణుక ఎల్లమ్మతల్లి దేవస్థానంలో అమ్మవారిని ఆదివారం చండీమాతగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కోటలోని నేసే వీధికి చెందిన కాలనీ వాసులు కోలాటంతో ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి సారె సమర్పించారు. అదే విధంగా కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీషిరిడిసాయినాథుని దేవస్థానంలో సాయిబాబాను కాఫీ విత్తనాలతో అలంకరించారు. సేవాఘడ్లో వెలసిన మాత జగదాంబను చండీమాతగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# ఘనంగా జాషువా, భగత్సింగ్ జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో ఆదివారం గుర్రం జాషువా 130వ జయంతి, భగత్సింగ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు దేశం కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కవి కోకిల జాషువా రచించిన విప్లవాత్మక గేయాలు, భగత్సింగ్ దేశభక్తి, విప్లవ అభ్యుదయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి కుళ్లాయిబాబు, నారాయణరెడ్డి, గోవిందప్ప, దేవదాస్, శామ్యూల్, నారాయణశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శప్రాయం

- మోలానా ఇబ్రహీం ఖలీల్ సాబ్




మాట్లాడుతున్న మోలానా ఇబ్రహీం ఖలీల్ సాబ్

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ముస్లింలకు ఆరాధ్య దైవంగా కొని ఆడపడుతున్న హజరత్ మహమ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శమని కేరళకు చెందిన మాదీన్ అకాడమీ ఫౌండర్ మరియు చైర్మన్ మోలానా ఇబ్రహీం ఖలీల్ సాబ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం అనంతపురంలోని రామత్ నగర్ లోని గౌసియా మసీదులో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో పవిత్ర ఖురాన్ పఠనం, నమాజు మరియు దువా తదితర ప్రత్యేక దైవ ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మోలానా ఇబ్రహీం ఖలీల్ సాహెబ్ మాట్లాడుతూ బోధనలు పవిత్ర ఖురాన్ సందేశాలను ఆచరించాలని తెలిపారు. ప్రవక్త జీవితం ఆదర్శమని సోదర భావం ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. అలాగే తోటి వారికి విశ్వాసం నమ్మకం సంరక్షణ కరుణతో సేవ చేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు సమాజంలోని ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యాలతో మెలుగుతూ సన్మార్గం లో తమ జీవితాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసియా మసీదు ముతవల్లి ఎం ఎం భాష, సెక్రెటరీ హోండా జీలాన్, హా ఫీజ్ ఖలీమ్ , హా ఫీజ్ జాఫర్ నిర్వాహకులు జిక్రియా నాజీమ్ ,రహమతుల్లా మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని పాలవెంకటాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పాలబండ్ల లోకేష్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో టీడీపీయువనేతదేవినేని ధర్మ తేజ మరియునాయకులు బ్రహ్మసముద్రం, శెట్టూరు, కంబదూరు మండల టిడిపి నాయకులతో కలసి పాల్గొనదంజరిగింది ఈ కార్య క్రమంలో.దేవినేన్ ధర్మ తేజ.మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు. మరియు పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాలుడి మృతికి కారణమైన డాక్టర్లను డిస్మిస్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

- జై భీమ్రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామప్పనాయక్

ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న జై భీమ్రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామప్పనాయక్

జ్వరం, వాంతులతో బాధపడుతూ చికిత్సకై ఆసుపత్రిలో చేరిన ఐదేళ్ల బాలుడికి సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేసి బాలుడు అహరోన్ కుమార్ ప్రాణాలు పోవడానికి కారణమైన వైద్యులను డిస్మిస్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జై భీమ్రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామప్పనాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్బీ అతిథి గృహంలో ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. చాబాల గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు అహరోన్ కుమార్ను తల్లిదండ్రులు తొలుత ఒక ప్రైవేటు క్లినిక్లో మూడు రోజులు చికిత్స చేయించిన తరువాత కోలుకోకపోవడంతో ప్రభుత్వాసుపత్రిలో చేర్చారని ఇక్కడ విధి నిర్వహణలో ఉన్న వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు ఆసుపత్రిలో చేరిన కొన్ని గంటలకే మరణించడం కలిచివేసే విషయమన్నారు. బాలుడి మృతిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణచేసి బాధ్యులనై డాక్టర్లను డిస్మిస్చేసి చట్టపరంగా చర్యలు తీసు కోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ కొడవండ్ల నరేష్, ఉపాధ్యక్షులు పొన్నూరు స్వామి, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ చుట్ట ప్రసాద్, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి ఆలయంలో పూజలు

-స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు





ప్రత్యేక పూజలందుకున్న ఉండబండ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారు

ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంవద్ద వెలసిన ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం షష్టి ఆదివారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్కుమార్ పర్యవేక్షణలో అర్చకులు ఉదయం వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్లకు అభిషేకాలు, అకుపూజలు నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించగా వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.

# మహాచండిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవార్లు

-భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు, కొనసాగిన అన్నదానాలు







ఉరవకొండ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం షష్టి ఆదివారం అమ్మవార్లు వివిధ రూపాల్లో దర్శనమివ్వగా అమ్మవార్ల దివ్యమంగళ రూపాలను దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఉరవకొండ పట్టణంలోని ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు, ఈశ్వరమ్మ అమ్మవారు, దుర్గాభవాని అమ్మవారు మహాచండిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమివ్వగా వెలిగొండ గ్రామంలో వెలసిన భగళాముఖి అమ్మవారు లలితాదేవిగా దర్శనమిచ్చారు. ఆయా ఆలయాల్లో గణపతి, నవగ్రహ పూజలు, హోమాలు కొనసాగాయి. ఉదయం మొదలు రాత్రి వరకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీలు భక్తులకు అన్నదానం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించాయి. కాగా సోమవారం సప్తమి మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవార్లు చదువుతల్లి సరస్వతిదేవి రూపంలో దర్శనమివ్వనున్నారు.

# మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా సుగమంచి శ్రీనివాసులు



మాల మహానాడు సంఘానికి నూతనంగా ఎంపికైన నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా సుగమంచి శ్రీనివాసులు మాల మహానాడు నాయకులు, సోదరులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా, నగర, మహిళా కమిటీలను ఎంపిక చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఓబులేసు, గౌరవ సలహాదారుడుగా, జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చియ్యేడు రాము, కార్యదర్శిగా సురేష్ బాబు, కోశాధికారిగా సోమశేఖర్, రాప్తాడు నియో జకవర్గ అధ్యక్షులుగా విజయకుమార్. నగర అధ్యక్షులుగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బాబు ప్రధాన కార్యదర్శిగా సురేంద్ర, కార్యదర్శిగా జయరాం, కోశాధికారిగా అనిల్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సాకే శ్రీదేవి, ఉపాధ్యక్షురాలుగా మన్నల అనిత, ప్రధాన కార్యదర్శిగా ఉరుముల సుమలత, కార్యదర్శిగా రామలక్ష్మమ్మ, కోశాధికారిగా సలవాడి జ్యోతి లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుగమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా నాయకులు, కుల సోదరులు, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నామీద వారు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలోని మాల కులస్తులకు అండగా ఉండి వారి సమస్యల పైన పోరాటం చేసి వాడికి న్యాయం జరిగే విధంగా పనిచేయడం జరుగుతుందన్నారు.

# ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

గుత్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని జక్కలచెరువు గ్రామ శివారు ప్రాంతంలోని ఓ తోటలో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు సిఐ రామారావు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి సూర్యప్రకాష్రెడ్డితో పాటు మరో ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 39,350 రూపాయల నగదుతో పాటు నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

# దశాబ్ద కాలంగా స్మశాన వాటికలు లేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు శాశ్వత పరిష్కారం

**- ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటికల ఏర్పాటు కోసం స్థలాల కేటాయింపు - ఎమ్మెల్యే, రాష్ట్ర టి డిపి ఉపాధ్యక్షుల చొరవతో శాశ్వత పరిష్కారం**

**అగళి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

దశాబ్ద కాలంగా పదుల సంఖ్యల గ్రామాల్లో స్మశాన వాటికలు లేక పేదలు దనికులు అనే వ్యత్యాసం లేకుండా దహన సంస్కరణలు చేయడానికి ఇబ్బంది పడ్డారు. మృతి చెందినప్పుడు మృతి చెందినప్పుడు పేద ధనిక బేదం లేదు. అగళి మండలంతోపాటు ఐదు మండలాలలో వందలాది గ్రామాల్లో స్మశాన వాటికలు లేక పేదలు ఇబ్బంది పడ్డారు. ఇది గమనించిన ఎమ్మెల్యే, టిటిడి మెంబర్ ఎంఎస్‌రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక చొరవ తీసుకుని రెవెన్యూ అధికారులతో రెండు మూడు నెలలుగా సమీక్ష నిర్వహించి స్మశాన వాటికలకు శాశ్వత పరిష్కారం చూపాలని, దళితులు, బిసిలు ఉన్నత వర్గాలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారికి స్మశాన వాటిక ఉండాలని తీర్మానించి 15 రోజుల్లో స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే గుండుమల ఆదేశించడంతో ఆ విధంగానే స్మశాన వాటికలు లేని గ్రామాలకు స్థలాలను కేటాయించి స్మశాన వాటికల నిరా ్మణాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అందులో భాగంగా మండల పరిధిలోలని ఆలూడి గ్రామానికి సర్వే నెంబర్ 132లో 0.70 ఎకరాల విస్తీర్ణంలో,కదిరేపల్లిలో సర్వే నెంబర్ 354లో 0.50 ఎకరాల విస్తీర్ణంలో, కరిదాసనపల్లిలో 315 సర్వే నెంబర్‌లో 0.40 ఎకరాల విస్తీర్ణం, పి.బ్యాడిగెర పంచాయితీలోని బ్యాడిగెరలో 125-3ఎ సర్వే నెంబర్‌లో ఎకరా విస్తీర్ణం,వడగుంటన పల్లిలో 9-3 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, యుటిహల్లిలో 125 సర్వే నెంబర్‌లో 0.40ఎకరాల విస్తీర్ణం, అగళి పంచాయితీలోని ఇరిగేపల్లి 196 సర్వే నెంబర్‌లో ఒక ఎకరా, నందరాజనపల్లిలో 196లో ఒక ఎకరా, మండల కేంద్రమైన అగళిలో సంత మార్కెట్ వద్ద ఒక ఎకరాను కేటాయించారు. కోడిపల్లి ఉమ్మడి పంచాయితీలో బొమ్మాసనపల్లిలో 355 సర్వే నెంబర్‌లో 0.12 ఎకరాల విస్తీర్ణం, ఆర్‌జిపల్లిలో 393 సర్వే నెంబర్‌లో 0.25 ఎకరాల విస్తీర్ణం, ముకడాంపల్లిలో 135 సర్వే నెంబర్‌లో 0.25 ఎకరాల విస్తీర్ణం, దాసేగౌడనపల్లిలో 285 సర్వే నెంబర్‌లో 0.30 ఎకరాల విస్తీర్ణం, హనుమనపల్లిలో 333-3 సర్వే నెంబర్ 0.24 ఎకరాల విస్తీర్ణం, పూలపల్లిలో సర్వే నెంబర్ 288లో 0.30 ఎకరాల విస్తీర్ణం, జంగమరపల్లిలో 26 సర్వే నెంబర్‌లో 0.30 ఎకరాల విస్తీర్ణం, కోడిపల్లిలో 204-6 సర్వే నెంబర్‌లో 0.24 ఎకరాల విస్తీర్ణం, ఇనగలూరు పంచాయితీలో ఇనగలూరు గ్రామానికి 427-1 సర్వే నెంబర్‌లో ఎకరాల విస్తీర్ణం, దొక్కలపల్లిలో 428 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, అల్లికెరలో 112 సర్వే నెంబర్ 0.50 ఎకరాల విస్తీర్ణం, లక్ష్మిపురంలో 113 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, బీరనపల్లిలో 428 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, నర్సాంబూది పంచాయితీలో 71 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, రామనపల్లిలో 241-3 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, కురుసొంగనపల్లి 267 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, కసాపురంలో 279 సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, జిజిపల్లి 177సర్వే నెంబర్‌లో 0.50 ఎకరాల విస్తీర్ణం, హెచ్‌డి హల్లి పంచాయితీలో హుల్లేకెర గ్రామంలో 29-1 సర్వే నెంబర్‌లో 0.20 ఎకరాల విస్తీర్ణం, గాయత్రి కాలనీలో 154సర్వే నెంబర్‌లో 0.30 ఎకరాల విస్తీర్ణం, మధూడి పంచాయితీలో మధూడి గ్రామంలో 40 సర్వే నెంబర్‌లో 0.70 ఎకరాల విస్తీర్ణంను సర్వేయర్లతో ఫీల్డ్ విజిట్ చేయడంతోపాటు స్కెచ్‌లను సిద్దం చేసి ఆ స్మశాన వాటికలకు భూములను కేటాయించి అంతా సిద్దం చేశామని, త్వరలోనే ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి చేతులు మీదుగా మండలంతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్లి వాటిని అందజేయనున్నట్లు తహశీల్దారు సుబ్బారావు, ఆర్‌ఐ చంద్రశేఖర్‌రావు తెలిపారు. గత 15 రోజులుగా రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని ఈ పనులను పూర్తి చేశారు.

## పది విద్యార్థులకు ఒకేషనల్ వృత్తి విద్యా శిక్షణ

ఈనెల 22 నుంచి వచ్చేనెల 02 వరకు...

ఎంఎస్ఎంఈ నేతృత్వంలో ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్.



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం.

**గోరంట్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని జడ్పీహెచ్ఎస్ బూదిలి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవులలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఒకేషనల్ వృత్తి విద్యపై ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విద్యా సంస్థలో బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసింగ్ మరియు ఇన్సూరెన్స్ ట్రేడింగ్ వంటి వ్యవస్థల పైన పూర్తిగా మెలికలు మరియు నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం కొనసాగించడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎం ఎస్ ఎం ఈ ద్వారా అందిస్తున్న సహాయ సహకారాలు మరియు ప్రోత్సహకాల గురించి మరియు ఈ రంగాలలో ఉపాధి అవకాశాల గురించి కోర్సు ద్వారా విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది. జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి గారు విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యాల గురించి తెలియజేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా ఉండేందుకు సహకరిస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పీ ఎం శ్రీ ఒకేషనల్ ట్రైనర్ గా ఎం యమునా బాయ్ ఏపీజీబీ మేనేజర్ చక్రవర్తి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ రవి కిరణ్ ,మీసేవ వినోద్, లక్ష్మీనారాయణ తదితరుల సహకారంతో విద్యార్థులకు వారి యొక్క నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం కోసం వారి సూచనలు మరియు సహాయ సహకారాలు భవిష్యత్తులో ఉంటుంది అని తెలియజేయడం జరిగింది.ఈ ఒక్క మహోన్నతమైన కార్యక్రమాన్ని విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడానికి మరియు బాసటగా నిలబడిన జిల్లా ఒకేషనల్ కార్యక్రమాల నిర్వహణ అధికారి మధు మనోహర్ కి మరియు ఏపీజీబీ మేనేజర్ చక్రవర్తి కి మరియు పోస్ట్ ఆఫీస్ మేనేజర్ రవి కిరణ్ కి మరియు వినోద్ మరియు లక్ష్మీనారాయణ కి బూదిలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఒకేషనల్ ట్రైనర్ అయినటువంటి యమునా బాయి తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## కనువిందు చేసిన ఇంద్రధనస్సు



ఇంద్రధనస్సును చూపిస్తున్న రైతు రాఘవేంద్ర

**కనేకల్లు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

కనేకల్ మండలం లో గత రెండు రోజుల నుండి వాతావరణంలోని మార్పులు చిరుజల్లు వలన ఆకాశం మేఘమృతమైంది పొలం పనులకు పోయిన రైతు ఏలంజి రాఘవేంద్రకు ఆకాశంలోని ఇంద్రధనస్సు కనువిందు చేసింది అని మేజర్ న్యూస్ తో తెలిపారు. ఈ సంవత్సరములోనే ఇంద్ర దాస్ తనస్సు కనువిందు చేసింది ఇది మూడోసారి అని రైతు రాఘవేంద్ర తెలిపారు కనేకల్ మండల వ్యాప్తంగా చిరుజల్లు కురుస్తున్నాయి

## స్కందమాత అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

**గుంతకల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



స్కందమాత అలంకారంలో దుర్గమ్మ ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీ క న్య కా ప ర మే శ్వ రి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 7వ రోజు అమ్మవారికి ఉదయం విశేష పూజలు నిర్వహించారు. సత్యనారాయణ బృందం చేత వానవిమాత మూలవిరాట్‌కు అలంకారము, మధ్యాహ్నం 12 గంటలకు హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

**రాయదుర్గం రూరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామ సమీపంలో కొండ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 14 మంది పేకాటరాయలను ఆదివారం అదుపులోకి తీసుకున్నట్లు సీఐ జయ నాయక్ తెలిపారు. డి.ఎస్.పి రవిబాబు ఆదేశాల మేరకు డ్రోన్ సహాయంతో పేకాట స్థావరాలపై దాడి చేసి 14 మందిని అరెస్టు చేసి 87 వేల 150 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఐదు ద్విచక్ర వాహనాలు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ జయ నాయక్ తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని వల్లకుంట సమీపంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని 4000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

## ఉమర్ యంత్రాలతో... ఖబరస్థాన్‌లో కంపలు తొలగింపు

- స్వచ్ఛంద సేవ చేసిన ఉమర్‌పై సొంత వర్గం హర్షం



స్మశానవాటికలో ముళ్ల కంపలు తొలగిస్తున్న ఉమర్

**గోరంట్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ప్రతి కుటుంబంలోనూ మరణించిన వారి జ్ఞాపకాలను పది కాలాలపాటు గుర్తుంచుకునే విధంగా సమాధులను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఓ సంప్రదాయం. అయితే అలాంటి తీపి జ్ఞాపకాలుగా ఖబరస్థాన్‌లో వుండే సమాధులు కంపచెట్లతో నిండిపోయి ఎన్నో కుటుంబాలకు పాత జ్ఞాపకాల సమాధుల ఆనవాళ్లు కూడా కనిపించకుండా పోతున్నాయని సొంత సామాజిక వర్గానికి చెందిన ముస్లిం మైనార్టీల కోరిక మేరకు తనువంతు చొరవ చూపి ఆ ఖబరస్థాన్‌లోని కంపచెట్లను యంత్రాల ద్వారా శుభ్రం చేసి సొంత సామాజిక వర్గంపై ఉన్న బాధ్యతను తనలో దాగివున్న సేవాభావాన్ని చాటుకున్నాడు తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు ఉమర్‌ఖాన్. గోరంట్ల పట్టణంలోని ఉర్దూ స్కూల్ పక్కన దాదాపు ఎకరా స్థలంలో గల ఖబరస్థాన్‌లో కంప చెట్లను జెసిబి, ట్రాక్టర్ల సాయంతో తొలగించి అందరి మన్ననలు పొందాడు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత ఉమర్‌ఖాన్. ఉర్దూ పాఠశాల ప్రహరీకి స్థానిక నివాస ప్రాంతాల ఇళ్లకు ఆ స్మశానవాటిక ఆనుకుని ఉండడంతో విష కీటకాలు ఇటు నివాసాల్లోకి అటు స్కూల్‌లోకి వస్తున్నాయని టిడిపి నేత ఉమర్‌ఖాన్ దృష్టికి ఆ ప్రాంతవాసులు తీసుకురావడంతో సొంత ఖర్చులతో ముస్లింల స్మశానవాటికలోని ముళ్ళ కంపలను తొలగించి శుభ్రపరిచి అందరి మన్ననలు పొందాడు ఉమర్‌ఖాన్. ఈ కార్యక్రమంలో మిట్టీ ఫకృద్దీన్, జాకిర్, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు



జన్మదిన వేడుకల దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ శ్రీ చరణ్ ల కుమార్తె జాయ్న శ్రీ జన్మదిన వేడుకల్లో మడకశిర నియోజకవర్గం వైకాపా నాయకుడు రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు మరియు హెచ్ కె ఆర్ అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బెంగళూరులోని హెసరగట్ట లో ఉన్న జనసేవ ట్రస్ట్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో యువ నాయకుడు హలుకూరుకాంతరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కుమార్తె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కుటుంబ సభ్యులు మరియు హెచ్ కె ఆర్ అభిమానులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా నాయకులు చిన్నారికి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతరకళాశాల కబడ్డీ పోటీలకు ధర్మవరం క్రీడాకారుడు ఎంపిక...!

**ధర్మవరం, సెప్టెంబరు 28(ప్రభాతవార్త)**




ధర్మవరం పట్టణానికి చెందిన కె.మణిదీప్ అంతర కళాశాల పోటీలకు ఎంపికైనట్లు కబడ్డీ కోచ్ పృథ్వీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణిదీప్ అనంతపురంలో ఎస్ఎస్బిఎన్ డిగ్రీ తృతియ సం వత్సరం చదువుతున్నాడు. అయితే అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ఈనెల 25న నిర్వహించిన కబడ్డీ సెలక్షన్లో మణిదీప్ ఉత్తమ ప్రతిభ కనబరచి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ జట్టుకు ఎంపి కయ్యారన్నారు. దీంతో మణిదీపన్ను నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్బాబు, ఆర్డీటీ ఏటీఎల్ శ్రీనివాసులు, కోచ్లు అనిల్,పృ థ్వీ, రాజశేఖర్ లు అభినందించారు.

## విద్యుత్ స్టార్టర్ చోరీ

**రాయదుర్గం రూరల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

వ్యవసాయ పొలంలో బోరు బావి నడిపేందుకు అమర్చిన విద్యుత్ స్టార్టర్ చోరీ అయినట్లు రైతు జయరాములు ఆదివారం వాపోయారు. వివరాల మేరకు కనేకల్ క్రాసులో నివాసం ఉంటున్న జయరాములు కు రాయదుర్గం మండలం గ్రామ పంచాయతీ పరిధిలో పొలంలో బోరు బావి ఉంది. శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు బోరుబావికి అమర్చిన స్టార్టర్ ను అపహరించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రెండు రోజుల పాదయాత్రపై.. ముస్లిం ఐక్యవేదిక చర్చ

-జిల్లాస్థాయి ముఖ్యనేతల సమావేశంలో...గోరంట్ల శంషుద్దీన్



సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ అధ్యక్షులు

**గోరంట్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

ముస్లిం ఐక్య వేదిక సత్యసాయి జిల్లా అధ్యక్షులు గౌస్‌ఖాన్ ఆధ్వర్యంలో కదిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులు గోరంట్ల శంషుద్దీన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీల రాజకీయ రిజర్వేషన్ కొరకు అక్టోబర్ 12, 13తేదీల్లో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో సింహాద్రిపురం నుండి పులివెందుల వరకు జరుగనున్న పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య వేదిక సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్‌ఖాన్, కదిరి తాలూకా అధ్యక్షుడు అలీ, పట్టణ కార్యదర్శి చాంద్, మైనార్టీ కార్యదర్శి హఫీజ్, అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వడ్డెర యువత.

**గోరంట్ల సెప్టెంబర్ 28 ప్రభాత వార్త**

మండలంలోని కమ్మల వాండ్లపల్లి గ్రామంలో ఆదివారం వడ్డెర సంఘ యువనేత నాగేంద్ర ఆధ్వర్యంలో వడ్డే ఓవన్న జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలోని బస్టాండ్ వద్ద నూతనంగా నిర్మిస్తు, త్వరలో ప్రారంభించబోవు వడ్డే ఓబన్న విగ్రహ స్తూపం వద్ద నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక యువత నేతృత్వంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యువత గంగాద్రి, సీన, సురేష్, నంద, శబరి,సోము, రాజు, రమేష్, అనిల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చండికాదేవి అలంకరణలో మారెమ్మ దర్శనం

- ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**గోరంట్ల సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని గుమ్మయ్య గారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో ప్రతి ఏడాది ఆనవాయితీగా నిర్వహిస్తున్న విజయదశమి పండుగ సందర్భంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఏడవ రోజు అయిన ఆదివారం మారెమ్మ మాత చండీకాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, ఈ సందర్భంగా గుమ్మ య్యగారిపల్లికి చెందిన ఉత్తప్ప కృష్ణమ్మ మరియు వడ్డేపల్లి కి చెందిన సురేష్, ప్రవళికల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి...!

**మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చేనేత ప్రముఖుడు...!**

**ధర్మవరం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం చేస్తున్న సందా రాఘవ

ధర్మవరం పట్టణంలో నిరుపేద రజక కుటుంబానికి చెందిన 7 వ తరగతి విద్యార్థి నితిన్ శనివారం రోజు కళాజ్యోతి సర్కిల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం అనంతపురంఆసుపత్రిలో తీసుకెళ్లి చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ధర్మవరం టీడీపీ నాయకులు సంధా రాఘవ , జింక పురు షోత్తం , మాల్యవంతం నారాయణస్వామి రజక, మృతుడు నితిన్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## విద్యుదాఘాతంతో మహిళ మృతి

- అనాథలైన మృతురాలి పిల్లలు

**ధర్మవరం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త**



కుమారులతో మృతురాలు సరస్వతి (ఫైల్ఫోటో)

విద్యుదాఘాతంతో ఓ మహిళ మృతిచెందిన సంఘటన ఆదివారం పట్టణంలోని శాంతినగర్ లో చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ రెడ్డప్ప, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని శాంతినగర్కు చెందిన దేరంగుల సరస్వతి కూలిపనులు చేసుకుంటూ పిల్లలను చదివించుకునేది. అయితే ఆదివారం ఉదయం ఇంటిని శుభ్రం చేస్తుండగా కరెంటు మోటారును పక్కకు జరిపే సమయంలో విద్యుధాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది.

## తాళం వేసి ఇంటిలో దొంగతనం

**బత్తలపల్లి, జూలై 28 సుప్రభాతవార్త**

ఇంటికి తాళం వేసి ఇంటి దేవుడికి వెళ్లిన చిన్నచిన్న రెడ్డి ఇంటిని గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బీరువాలోని బంగారు చైను, రూ. ఐదువేల నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి మండలం వేల్పుమడుగు గ్రామానికి చెందిన దేవరపల్లి చిన్న చిన్నారెడ్డి అను అతను కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం శుక్రవారం తమ ఇలవేల్పు దేవుడైన అహోబిలేశ్వర స్వామికి వెళ్లినట్లు తెలిపారు. తిరిగి శనివారం ఇంటికి రాగా ఇంటికి వేసి ఉన్న తాళాన్ని పగలగొట్టి ఇంటి లోపల ఉన్న బీరువా లాకర్ని పగుల కొట్టారన్నారు. బీరువాలో పెట్టిన 3.5 తులాల బంగారు చైను, రెండు జతల కమ్మలు, రూ. ఐదువేల నగదును ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగతనం చేసినట్లు చిన్న చెన్నారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు చేశాడన్నారు. అనంతరం గ్రామానికి వెళ్లి దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బళ్లారి జిల్లాలోని పర్యాటక ప్రాంతాల పరిరక్షణ, అభివృద్ధికి కృషి చేద్దాం.... ముండరగి నాగరాజ్



ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముండ్రగి నాగరాజ్

**బళ్లారి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

మన చుట్టూ ఉన్న చారిత్రక ప్రదేశాలను సంరక్షించడం, అభివృద్ధి చేయడం మరియు రక్షించడం మనందరి కర్తవ్యమని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చర్మ పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ ముండరగి నాగరాజ్ అన్నారు."పర్యాటకం, స్థిరమైన పరివర్తన" సందేశంతో నగరంలోని చారిత్రాత్మక కోట ముందు ఉన్న ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రంలో అనేక చారిత్రక పర్యాటక స్థలాలు, అద్భుతమైన ప్రాంతాలు ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాలైన హంపి ,తుంగభద్ర ఆనకట్ట ఇప్పుడు పొరుగున ఉన్న విజయనగర జిల్లా పరిధిలో ఉన్నాయి. అయితే, మన బళ్లారి జిల్లాలో సండూర్‌లోని కుమారస్వామి ఆలయం, స్వామిమలై అటవీ అభయారణ్యం, నారిహల్లా జలాశయం, ప్రపంచంలోని రెండవ ఏకశిలా కొండ, బళ్లారి చారిత్రక కోట, మించెరి కొండ, సంగనకల్లు కొండ, సిరుగుప్పలోని తెక్కలకోటె, కెంచనగుడ్డ, కురుగోడులోని దొడ్డ బసవేశ్వర ఆలయం వంటి అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని ఆయన అన్నారు. వీటిని అభివృద్ధి పరిచి పర్యాటక స్థలాలుగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. పాఠశాల మరియు కళాశాల విద్యార్థులను మన చుట్టూ ఉన్న పర్యాటక ప్రదేశాలకు ఒక రోజు పర్యటనకు తీసుకెళ్లి, ఉపాధ్యాయులు చారిత్రక ప్రదేశాల గురించి సమాచారాన్ని అందిస్తే, అది వారిలో ఆసక్తిని కలిగిస్తుందన్నారు. నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లు మరియు సోషల్ మీడియాకు బానిస కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, మనశ్శాంతి పొందడానికి పర్యాటక ప్రదేశాలను కూడా సందర్శించాలని ఆయన విద్యార్థులకు కోరారు.

## నేడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ రాక

జన స్పందన, కెడిపి సభల్లో పాల్గొననున్న మంత్రి

**బళ్లారి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త)**



జిల్లా మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్

రాష్ట్రగృహనిర్మాణం, వక్ఫ్ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి , బళ్లారి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బి.జెడ్. జమీర్ అహ్మద్ ఖాన్ ఈనెల 29న బళ్లారి కి రానున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు ఆయన బళ్లారి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 01.30 వరకు, నగరంలోని డాక్టర్ రాజ్‌కుమార్ రోడ్‌లోని కొత్త జిల్లా పరిపాలన భవనం ఆవరణలో నిర్వహించే జిల్లా స్థాయి జనస్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తారు.మధ్యాహ్నం 02.15 నుండి సాయంత్రం 06 గంటల వరకు, ఆయన నగరంలోని జెడ్‌పిలోని అబ్దుల్ నజీర్ సాబ్ హాల్‌లో బళ్లారి జిల్లా త్రైమాసిక కెడిపి ప్రగతి సమీక్షా సభలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన హోస్పేటకు వెళ్లి బస చేస్తారు.30న ఆయన హోస్పేట నుండి తోరణగల్లు జిందాల్ విమానాశ్రయానికి మధ్యాహ్నం 03 గంటలకు చేరుకుని ప్రత్యేక విమానంలో బెంగళూరుకు బయలుదేరుతారని వ్యక్తిగత కార్యదర్శి సర్ఫరాజ్ ఖాన్ తెలిపారు.

## జిఎస్‌టి తగ్గింపు ధరలను అమలు చేయాలి

**శ్రీకాళహస్తిలో అంగడంగడికి వెళ్లి కలెక్టర్ పరిశీలన**

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

పతి షాపు నిర్వాహకులు తగ్గించిన జిఎస్‌టి మేరకు ధరలను ఖరారు చేసుకొని విక్రయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ సూచించారు. అయితే తమకు పాత ధరలతోనే సరకులు సరఫరా అవుతున్నాయని దుకాణం దారులు కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తిలో జిల్లా కలెక్టర్ నాలుగుమాడ వీధుల్లో దుకాణం దుకాణానికి వెళ్ళి నిర్వాహకులతో జిఎస్‌టికి సంబంధించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం జిఎస్‌టి తగ్గింపు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంకటేశ్వరన్ జనాల్లోనూ, దుకాణం దారుల్లో అవగాహన కల్పించుటకు చొరవ చూపారు. ప్రతి గడపకు జిఎస్‌టి తగ్గింపు పలాలు అందేలా విస్తృత ప్రచారం చేసారు. ఈ సందర్భంగా దుకాణం దారులు కలెక్టర్ దృష్టికి తెచ్చిన సమస్యలపై స్పందిస్తూ వాటిని త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ వెంకటేశ్వరన్ భరోసా ఇచ్చారు. తాము ఉత్పత్తి దారులతో చర్చిస్తున్నామని వివరించారు. కొత్త తగ్గిపు పన్నుతో ఎంఆర్‌పిలు వస్తాయని వివరించారు. కలెక్టర్ నాలుగుమాడ వీధుల్లోని ప్రతి అంగడి వద్దకు వెళ్ళ కొనుగోలుదారులు, అమ్మకం దారులతో మమేకమయ్యారు. బంగారు దుకాణాలు, బుక్‌స్టాల్స్ బేరివారి మండపం వద్ద ఉన్న సూపర్‌బజార్‌లో వస్తువులపై ఉన్న ధరలను అమ్మకం దారుడు అందిస్తున్న ధరలను పరిశీలించారు. సూపర్‌బజార్ యజమాని మహమ్మద్‌తో చర్చించారు. అలాగే బుక్‌స్టాల్ యజమాని ఆరవిందరెడ్డితో చర్చించారు. వారు జిఎస్‌టి తగ్గింపు ఇన్వాయిస్ రావటం లేదని బిల్లులు చూపారు. అయితే కొనుగోలు దారులు తమను నిలదీస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ వీటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**ప్రతిగడపకు ఫలాలు అందాలి**

క్షేత్ర స్థాయిలో పరిశీలనలు, అవగాహన కల్పించిన కలెక్టర్ వెంకటేశ్వరన్ మీడియాతో మాట్లాడుతూ జిఎస్‌టి ఫలాలు ప్రతి గడపకు చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని వివరించారు. నిత్యావసర వస్తువులు, మెడికల్స్, ఎలక్ట్రానిక్స్ పరికరాలపై జిఎస్‌టి తగ్గింపు వచ్చిందని వీటిని ప్రతి వినియోగదారునికి అవగాహన కల్పించి ఆ ఫలాలను దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ అవగాహన ర్యాలీలో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, వాణిజ్య పన్నుల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మీ దేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున శరన్నవరాత్రి ఉత్సవాలు 7వ రోజైన ఆదివారం అమ్మవారికి శ్రీ విజయలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం (అభిషేకం) నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి విజయ లక్ష్మీదేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

